ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 02 మే, 2026 | పేజీలు :08

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు: ఎస్పి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజులు (మే 1వ తేది నుండి 31 తేదీ వరకు) జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలిలు ,పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# లేబర్ కోడ్‌లు రద్దు చేసేంతవరకు పోరాడుతాం

### 141వ మేడే వేడుకల్లో సిపిఐ, ఎఐటియుసి నాయకుల హెచ్చరిక

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** దేశంలోని కార్మిక వర్గానికి నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేసేంతవరకు పోరాడుతామని, అందుకు సింగరేణి కార్మికులు ఏఐటియుసి ఇచ్చే పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, సిపిఐ నగర కార్యదర్శి కె.కనక రాజులు పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన 141 వ మేడే వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా, కార్మిక వర్గానికి నష్టం వాటిల్లే విధంగా కేంద్రం లోని బిజేపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పై మేడే స్ఫూర్తి తో ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను కాపాడుకోవాలని వారు కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. కేంద్రం లోని బిజేపి ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మందబలంతో కార్మికుల హక్కులను హరించే విధంగా చట్టాలను మార్చడం దుర్మార్గమైన చర్య అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి మేడే స్ఫూర్తి తో నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేసేంతవరకు ఉద్యమాలు నిర్వహించి కేంద్రం లోని బిజేపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని వారు పేర్కొన్నారు. దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న హక్కులు లేబర్ కోడ్ లతో తొలగించబడతాయని, ముఖ్యంగా ఎనిమిది గంటల పని విధానం 12 గంటల పని విధానం అమలు చేయాలని చూస్తుందని, లేబర్ కోడ్ ల అమలు వల్ల ఉద్యోగ భద్రత, వేతన భద్రత ఉండదని, యూనియన్ లు పెట్టుకునే అవకాశం ఉండదని వారు పేర్కొన్నారు.నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేసేంతవరకు, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కొనసాగించాలనే డిమాండ్ చేస్తూ ఉద్యమాలు నిర్వహించి కేంద్రం లోని బిజేపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు పేర్కొన్నారు. అదే విధంగా అర్జీ వన్ ఏరియా లోని గనులు, డిపార్ట్మెంట్స్, ఓసిపి 5 లలో మరియు జనగామ, పవర్ హౌజ్ కాలనీ, పైవింక్లయిన్ చౌరస్తా వద్ద నాయకులు మేడే పతాకాలను ఆవిష్కరణ చేశారు. భాస్కర్ రావు భవన్ లో మేడే పతాకావిష్కరణ ను రంగు శ్రీను, కనక రాజు లు చేయగా,ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు గౌతం గోవర్ధన్, గోసిక మోహన్,మాదన మహేష్,బోగ సతీష్ బాబు,ఎస్ వెంకట్ రెడ్డి, ఎం.ఎ.గౌస్,పి.విజయలక్ష్మి ,దొంత సాయన్న,చెప్యాల భాస్కర్,ఎం చక్రపాణి, బోయిన స్వామి, ఆకునూరి శంకరయ్య, దాసరి అనిల్, తాళ్ళపెల్లి మల్లయ్య, మాటేటి శంకర్, మడికొండ ఓదెమ్మ,తొడుపునూరి రమేశ్ కుమార్,మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, బలుసు రవి, బండి మల్లేష్, ఇజ్జగిరి రాజు, ఎం.సత్యనారాయణ, దాసరి శ్రీనివాస్, వేముల అశోక్, రేణికుంట్ల ప్రీతం, ఆసాల నవీన్ తదితరులు పాల్గొన్నారు. మేడే వేడుకల సందర్భంగా కళాకారులు కన్నం లక్ష్మి నారాయణ, లెనిన్,ఎజ్జ రాజయ్య,ఆసాల రమ లు మేడే చైతన్య గీతాలు ఆలపించారు.



---

## జెట్టి శంకర్ రావుకు
# శ్రమ శక్తి అవార్డు



### మంత్రి వివేక్ చేతుల మీదుగా ప్రదానం

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** నాలుగు దశాబ్దాలుగా కార్మికుల కోసం సేవలందిస్తున్న ఐఎన్టియుసి సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావుకు తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక శ్రమ శక్తి అవార్డు లభించింది. ఈ అవార్డును రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. సింగరేణిలో ట్రేడ్స్‌మెన్‌గా వృత్తి జీవితాన్ని ప్రారంభించిన శంకర్ రావు యూనియన్‌లో పలు కీలక పదవులు నిర్వహిస్తూ కార్మిక హక్కుల కోసం కృషి చేశారు. యువతకు శిక్షణ అందించడంతో పాటు సంక్షేమ కార్యక్రమాల్లో విశేష సేవలు అందించినందుకు గాను ఈ గుర్తింపు లభించింది. ఈ అవార్డు తన సేవలకు దక్కిన గౌరవమని పేర్కొన్న జెట్టి శంకర్ రావు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

---

## అన్ని రంగాల కార్మికుల
# సంక్షేమానికి కృషి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
### హాజరైన కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పి మహేష్ బి గితే

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** అన్ని రంగాల కార్మికులకు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మే డే సందర్భంగా తంగళ్లపల్లి మండలం మండేపల్లి లోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో వేడుకలను శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మే డే వేడుకలు ఆనాడు కార్మికుల హక్కుల కోసం పోరాడిన వారి స్పూర్తిగా నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్మికుల కష్టం, చెమట చుక్కలతో రూపుదిద్దుకున్న వస్తువులను మనం నిత్య జీవితంలో ఉపయోగిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిగ్ వర్కర్ల కోసం అసెంబ్లీలో చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేస్తున్నారని, వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఐటీఐ లను ఏటీసిలుగా అప్‌గ్రేడ్ చేసిందని వెల్లడించారు. రతన్ టాటా వారితో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడి నూతన టెక్నాలజీకి అనుగుణంగా మండేపల్లి, రుద్రంగికి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు మంజూరు చేశారని వెల్లడించారు.

**అందరికీ గౌరవం ఇవ్వాలి..**

మహాత్మా గాంధీజీ ప్రకారం అందరికీ సమాన గౌరవం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చట్టాలు తీసుకువచ్చి అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రాచారి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, ప్రిన్సిపాల్ కవిత, సాగర్, రచన పాల్గొన్నారు.




## కొనుగోలు కేంద్రంలో అదనపు కలెక్టర్ పరిశీలన



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట/గంభీరావుపేట :** గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా ధాన్యం కుప్పలు, వసతులు పరిశీలించి.. పలు సూచనలు చేశారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. అనంతరం గంభీరావుపేట మండలం లింగన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్, ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ లోని శ్రీ సాయి ఇండస్ట్రీస్ మిల్లులో అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం దిగుమతి ఇతర అంశాలపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే దించుకొని లారీలు పంపాలని సూచించారు. పరిశీలనలో తహసీల్దార్లు మారుతి రెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం



**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని కంచర్ల గ్రామం బస్టాండ్ సమీపంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. బస్టాండ్ వద్ద ఉన్న గుడిసెతో పాటు చుట్టు పక్కల ఖాళీ పోలాలు, గ్రామ పంచాయతీ బోరు మోటర్ వైర్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. మంటలను గమనించిన సర్పంచ్ సామల్ల దేవరాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది, రైతులు మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో చాట్ల శంకర్ హోటల్ పూర్తిగా కాలిపోగ 20వేల నష్టం, గ్రామపంచాయతీకి 10వేల నష్టం జరిగింది. ప్రభుత్వం బాదితున్ని ఆదుకోవాలని గ్రామప్రజలు కోరారు.

## రైతులకు అవగాహన

**ప్రజాపక్షం /చందుర్తి :** మండలం లోని కిష్టంపేట గ్రామ పంచాయితీ ఆవరణ లో శుక్రవారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యం లో రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు తెలిపారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి శరత్ బాబు హజరై రైతులకు యూరియా వాడకం , పంట మార్పిడి,సాగునీటి సంరక్షణ ,సేంద్రియ ఎరువుల వాడకం, రసాయన ఎరువుల వాడకం తగ్గించడం తదితర అంశాలపై అవగాహణ కల్పించామన్నారు.రాబోవు వానకాలం లో సీజన్ లో సన్న రకాల వరి ధాన్యం సాగు చేసి ప్రభుత్వం అందించే బోనస్ పొందాలని , ఆయిల్ ఫామ్ సాగు పై దృష్టి సారించాలని సూచించామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ మధుకర్ , ఏఇఓ శిరీష, ఆయిల్ ఫామ్ కంపేనీ ప్రతినిధి నాగరాజు పాల్గొన్నారు.

## ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సభలు

### నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ నెల 2 వ తేదీన శనివారం జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ స్థాయి సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 2 వ తేదీన శనివారం నియోజకవర్గ స్థాయి సభల నిర్వహణపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సభను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరు గ్యారంటీలు. వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలతో కరపత్రం రూపొందించాలని, దానిని కార్యక్రమంలో అందజేయాలని తెలిపారు. మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, వివిధ పథకాల లబ్ధిదారులను ఆహ్వానించాలని ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.సభలు తెలంగాణ రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) స్వాగతోపన్యాసం, పరిచయం అలాగే సీఎం గారి సందేశం వినిపించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలు, సాధించిన విజయాలపై శాఖల ద్వారా సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఆర్డీఓ గీత, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఘనంగా 'మే' డే వేడుకలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించి అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిల్ ఎల్లయ్య జెండా ఆవిష్కరించారు .ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కోమటి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 86లో చికాగో నగరంలోని హే మార్కెట్ లో పని గంటల తగ్గింపు కోసం బానిసత్వ విముక్తి కోసం పోరాడి ప్రాణాలర్పించిన కార్మికుల త్యాగాలను ఆయన స్మరించుకున్నారు.వారి పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న హక్కులని కొనియాడారు .కార్మికుల హక్కుల సాధనలో మేడే ప్రాముఖ్యతను వివరించారు.సమాన పనికి సమాన వేతనం 8 గంటల పని దినాలు ఆదివారం సెలవు ఇవ్వాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తుందని పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలు రూపొందిస్తూ వారికి కొమ్ము కాస్తుందని విమర్శించారు .ఈ విధానాలు కార్మికుల జీవన ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు,గ్రామపంచాయతీ సిబ్బంది మధ్యాహ్నం భోజనం కార్మికులు ఆటో హమాలీ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో కార్మికుల శ్రమ వెలకట్టలేనిది

### మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సమాజ అభివృద్ధిలో కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి అన్నారు. శుక్రవారం సిఐటియు, బిఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో సిరిసిల్ల లేబర్ అడ్డాలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరై మాట్లాడారు. నేడు ప్రపంచంలో పొద్దు పొడిచిన నుండి రోజు ముగిసే వరకు ఎన్నో రంగాలలో నేటి ఆధునిక ప్రపంచ లో మనిషి జీవనం సాఫీగా సాగే క్రమంలో శ్రమనీ పెట్టుబడిగా పెట్టి పని చేసే ప్రతి కార్మికుడిని ప్రతి ఒక్కరు గౌరవించాలని అన్నారు. ముఖ్యంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వారి ఆరోగ్యాలను సైతం పనంగా పెట్టి సమాజం కోసం ముందు వరుసలో ఉండి పోరాడే శ్రమజీవులు వారి సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమలలో మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా, గూడూరి ప్రవీణ్, వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్ సభ్యులు గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్, అడిచర్ల రూపా సాయి, బత్తుల రమేష్, మ్యాన రవి, రిక్కమల్లె సంపత్, వెంగళ శ్రీనివాస్, పోరండ్ల రమేష్, ముషం రమేష్, కోడం రమణ,కాసర్ల శంకర్, పారిశుధ్య కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బోధనేతర సిబ్బంది బదిలీలకు ఆన్‌లైన్ దరఖాస్తులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తున్న బోదనేతర సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం మరియు డైరెక్టర్, పాఠశాలల విద్య, తెలంగాణ, హైదరాబాద్ గారి ఉత్తర్వుల మేరకు బదిలీల ప్రక్రియ చేపట్టినట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.సిబ్బంది సర్వీస్ వివరాలు,ఖాళీల జాబితాను సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపించినట్లు ఆమె పేర్కొన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిన వివరాలను పరిశీలించుకుని, నాలుగు సంవత్సరాలు పూర్తి చేసి తప్పనిసరి బదిలీకి అర్హులైన సిబ్బంది నిర్ణీత షెడ్యూల్ ప్రకారం మే 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అలాగే అభ్యర్థులు మే 8వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రత్యేక కేటగిరీకి చెందిన సిబ్బంది సంబంధిత ధృవపత్రాలను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, పెద్దపల్లిలో సమర్పించాలని ఆమె కోరారు. కావున జిల్లాలోని బోదనేతర సిబ్బంది అందరూ నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, బదిలీ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద ఆ ప్రకటనలో సూచించారు.

## బుద్ధుడి బోధనలు నేటి సమాజానికి స్ఫూర్తి

**ప్రజాపక్షం/ ఎల్లారెడ్డిపేట :** గౌతమ బుద్ధుడు రాజ కుటుంబంలో పుట్టి సమాజంలోని అనేక విషాద సంఘటనలు చూసి చలించిపోయి ,కుటుంబం వదిలి అడవుల్లో తపస్సు చేసి జ్ఞానోదయం పొంది కోరికలను విడిచిపెట్టాలనీ, అహింసా మార్గం అనుసరించాలనీ ,అష్టాంగ మార్గం బోధించి ప్రపంచానికి మార్గం చూపుతూ చేసిన బోధనలు నేటి సమాజంకు స్ఫూర్తిదాయకమని తెలంగాణ వివేక రచయితల సంఘం అధ్యక్షుడు డా. వాసరవేణి పర్శరాములు అన్నారు. తేదీ 1.5.2026 న ఎల్లారెడ్డిపేటలో తెలంగాణ వివేక రచయితల సంఘం ఆధ్వర్యంలో బుద్ధుడి జయంతిని నిర్వహించి ఆయన ఫోటోకు పూలాలంకరణచేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా తెవిరసం అధ్యక్షుడు డా.వాసరవేణి పర్శరాములు మాట్లాడుతూ బుద్ధుడు క్రీస్తుపూర్వం 563 లో శుద్దోదనుడు, మాయాదేవిలకు జన్మించాడనీ తెలిపారు సమాజంలో జరుగుతున్న సంఘటనలను, దుఃఖాన్ని చూసి చలించిపోయి కుటుంబాన్ని వదిలి, సన్యాసిగా మారి, తపస్సు చేసి, జ్ఞానోదయం పొందాడనీ అష్టాంగ మార్గం బోధించాడనీ, సరైన దృష్టి, సరైన మాట, కర్మ, సంకల్పం, జీవనం, వ్యాయామం, స్మృతి, ధ్యానం ఉండాలని తెలిపారని, మూఢనమ్మకాలు వద్దని, భౌతికమైన విషయాలకు,వాస్తవాలకు, జ్ఞానానికి ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. నేటి సమాజంలో హత్యలు, అత్యాచారాలు, హింస ,దోపిడీ, క్రూరత్వం, స్వార్థం , మోసాలు, దొంగతనాలు పెరిగిపోయాయని ఇవన్నీ తగ్గాలంటే బుద్ధుని బోధనలు అనుసరణీయమని , అక్షరాల ఆచరిస్తే మంచి సమాజం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెవిరసం అధ్యక్షుడు డా.వాసరవేణి పర్శరాములు, జిల్లా కార్యదర్శి దుంపెన రమేశ్, బాలా గౌడ్,దనాల నర్సయ్య, మామిండ్ల కనకయ్య, సాయికృష్ణ, డి. నవనీత్, ముఖేష్, దుంపెన హరికన్న తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కృష్ణారావు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం స్థానిక సర్పంచ్ బండి రాజేష్,తహసిల్దార్ వరప్రసాద్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డిలతో కలిసి కృష్ణారావు ప్రారంభించారు. రైతుల సౌకర్యం కోసం వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,రైతులు శుద్ధి చేసిన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని కృష్ణారావు రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం అల్లేశంకర్, సీసీలు రాజేందర్, పురుషోత్తం, సాయెందర్,మహిళా సంఘ సభ్యురాలు, రైతులు పాల్గొన్నారు.

## డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌కు డిఎస్‌పిగా పదోన్నతి

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** జగిత్యాల పోలీస్‌శాఖలో డిసిఆర్‌బిగా ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ ఇటీవల డీఎస్పీగా పదోన్నతి పొందారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ను నూతన డిఎ స్పి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పదోన్నతి పొం దిన శ్రీనివాస్ ను జిల్లా ఎస్పీ అభినందించి పదోన్నతి శుభాకాంక్ష లు తెలియజేశారు.పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అన్నారు. పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలు రాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలసి ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు.

## ప్రపంచ 'మే' డే దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రపంచ మే డే దినోత్సవ వేడుకలను శుక్రవారం కార్మికులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను గొర్రె చిన్న భూమయ్య ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కార్మికులు నాగరాజు, వెంకటాద్రి, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ తిమ్మని అంజయ్య, శ్రీకాంత్, లక్ష్మి నరసయ్య, గంగు, నర్సు, పారిశుద్ధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల స్లీపర్స్ అండ్ స్కావెంజర్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ జెండా ఆవిష్కరించగా, సిపిఐ సీనియర్ నాయకులు గుంటి వేణు మట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని, కార్మికులు కొట్లాడి సాధించుకున్న చట్టాలను తిరిగి అమలు చేయాలన్నారు. అనాడు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని కాలన్ని నేడు కేంద్ర ప్రభుత్వం 10 నుంచి 12 గంటలకు మార్చి జీవో తీసుకురావడం జరిగిందని, దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం అంత పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు సిద్ధం కావాలని గుంటి వేణు పిలుపునిచ్చారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, యూనిఫామ్, ఇన్సూరెన్స్, పిఎఫ్ సౌకర్యంల కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కూర రాకేష్ మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, కార్మిక సెలవులు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్మిక సంఘ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం



**ప్రజాపక్షం/చందుర్తి :** మండలం లోని కిష్టంపేట గ్రామ పంచాయితీ ఆవరణ లో శుక్రవారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యం లో రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు తెలిపారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి శరత్ బాబు హజరై రైతులకు యూరియా వాడకం, పంట మార్పిడి,సాగు నీటి సంరక్షణ, సేంద్రియ ఎరువుల వాడకం, రసాయన ఎరువుల వాడకం తగ్గించడం తదితర అంశాలపై అవగాహణ కల్పించామన్నారు.రాబోవు వానకాలం లో సీజన్ లో సన్న రకాల వరి ధాన్యం సాగు చేసి ప్రభుత్వం అందించే బోనస్ పొందాలని , ఆయిల్ ఫామ్ సాగు పై దృష్టి సారించాలని సూచించామన్నారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ మధుకర్ , ఏఇఓ శిరీష,ఆయిల్ ఫామ్ కంపేనీ ప్రతినిధి నాగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల జిల్లా కేంద్రంలో అన్ని విభాగాల కార్మిక సంఘాల నాయకుల ఆద్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగిత్యాల పట్టణంలో టవర్ సర్కిల్, అంగడి బజార్ , సాయి రామ్ నగర్ , బీట్ బజార్ సర్కిల్ లో ఏఐటియుసి ఆధ్వర్యంలో మే డే సందర్భంగా ఏఐటియుసి నాయకులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెన్న మహేష్, మాడిశెట్టి కిరణ్, పూదరి మల్లేశం, మర్రి శంకర్, తదితరులు ఉన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/కొడిమ్యాల :** కొడిమ్యాల మండలం లోని నల్లగొండ గ్రామంలో శుక్రవారం హనుమాన్ ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కనుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ చొప్పదండి శాసనసభ్యులు కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ సర్పంచ్ మాళవిక శ్రీకాంత్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మేనేని రాజ నర్సింగారావు, నర్సయ్య వార్డ్ మెంబర్స్, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, పాల్గొన్నారు.

## బహుజన రాజ్యమే లక్ష్యం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడిచినా, పాలకులు మారినా అణగారిన వర్గాల తలరాతలు మారలేదని బహుజన సమాజ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు విబ్రాం శేఖర్ విమర్శించారు. పార్లమెంట్ ఇంచార్జి వరికిల్ల మల్లేష్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య అధ్యక్షతన జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు విబ్రాం శేఖర్, వరంగల్ జోన్ 2 ఛీప్ జోనల్ ఇంచార్జ్ దాగిళ్ళ దయానంద రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు విబ్రాం శేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ పాలించినా, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్,ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్నా దళితులు, బహుజనుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగినట్లుగానే నేటికీ దళితులపై దాడులు, అత్యాచారాలు కొనసాగుతున్నాయని, దీనికి బహుజనులు పాలితులుగా ఉండటమే కారణమని పేర్కొన్నారు. బహుజనుల కష్టాలు తీరాలంటే రాజ్యాధికారం సాధించడం తప్ప మరో మార్గం లేదని, ఆ దిశగా కార్యకర్తలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్. కార్యదర్శి నక్క తిరుపతి కోశాధికారి పులిపాక బొంద్యాలు మహిళా కన్వీనర్ అనిత,పెద్దపల్లి నియోజకవర్గం ఇంచార్జి సిపెల్లి కొమురయ్య,అధ్యక్షులు బొంకురి దుర్గయ్య,ఉపాధ్యక్షులు భూమయ్య, కోశాధికారి మల్లారపు రవి.పట్టణ అధ్యక్షురాలు రామిళ్ల శారద,నియోజకవర్గ స్థాయి బీఎస్పీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్మాల ప్రాజెక్టుకు తగ్గుతున్న సామర్థ్యం, ఆందోళనలో రైతాంగం



**తగ్గుతున్న సామర్థ్యం.. ఆందోళనలో రైతాంగం**

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** దశాబ్దాల చరిత్ర ఉన్న గంభీరావుపేట నర్మాల ప్రాజెక్టు కు సరైన నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుతోందని, దీనివల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. జిల్లాలోనే చారిత్రాత్మక నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు నిర్వహణపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. వరద ఆప్రాన్ పునర్నిర్మాణం గతంలో వచ్చిన భారీ వరదలకు ప్రాజెక్టు కింది భాగంలో ఉన్న ఆప్రాన్ పూర్తిగా కొట్టుకుపోయిందని అన్నారు. దీనివల్ల ప్రాజెక్టు పునాదులకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని ఆరోపించారు. యుద్ధ ప్రాతిపదికన అత్యంత పటిష్టంగా ఆప్రాన్ నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. బందోబస్తు కాలువలు గండ్లు పడకుండా ఇరువైపులా పటిష్టమైన లైనింగ్ మరియు బందోబస్తు పనులను చేపట్టాలన్నారు. వెంటనే పూడిక తీయాలన్నారు. ఎగువ మానేరు ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 2.2 టిఎంసి లు. అయితే, దశాబ్దాలుగా కురుస్తున్న వర్షాలు, ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరుతున్న మట్టి, ఇసుక కారణంగా ప్రాజెక్టులో సగానికి పైగా పూడిక పేరుకుపోయిందనీ ప్రస్తుత పరిస్థితి అధికారిక లెక్కల ప్రకారం ప్రాజెక్టులో ప్రస్తుతం కేవలం 1 టిఎంసి నీరు మాత్రమే నిల్వ ఉండే అవకాశం ఉందనీ నష్టం మిగిలిన 1.2 టిఎఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మీసం లక్ష్మణ్, కుర్ర రాకేష్ వెంకటేష్ లు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



**ప్రజాపక్షం/ముస్తాబాద్:** 140వ మేడే ఉత్సవాల్లో భాగంగా ముస్తాబాద్ మండలంలో 15 గ్రామాలలో ఏఐటిసి సిపిఐ ఆధ్వర్యంలో జెండాల ఆవిష్కరించి గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలు జరపడం జరిగింది. ఇందులో భాగంగా తుర్కపల్లి ఆవులు గూడెం నావాపూర్ రామలక్ష్మపల్లె కొండాపూర్ చిప్పలపల్లి బంధం కల్వరి సేవాలాల్ తండా మద్దికుంట మోహిని కుంట లాంటి గ్రామాలలో జెండాలను ఆవిష్కరించారు. ముఖ్యంగా పోతుగల్ గ్రామంలో ఆవునూరు గ్రామంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గుంటివేని హాజరై మాట్లాడారు. ఆవునూరు గ్రామంలో మాజీ జెడ్పిటిసి గుండం నరసయ్య సర్పంచ్ మాజీ సర్పంచులు పాల్గొన్నారు. పోతుగల్ గ్రామంలో అమ్మాలి కార్మిక సంఘం జిల్లా నాయకులు మిద్దె నరసన్న అధ్యక్షతన జరిగిన, సభలో సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ గుంటి వేణు పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్ది గారి పద్మ శ్రీనివాస్ మాజీ సర్పంచ్ గౌతమ్ రావు ధర్మేందర్, ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ రాజు అమల కార్మిక సంఘం నాయకులు అనలేని బూదన్న, చందు,రాజేందర్, బాల నర్సు మల్లయ్య, రాజు, చక్రధాల్, నరసయ్య, రాజయ్య తదితర అనేక మంది కార్మిక సంఘం నాలుక పాల్గొనడం జరిగింది 140 సంవత్సరాల క్రితం అమెరికా లోని చికాకు నగరంలో హేయ మార్కెట్ వద్ద కార్మికులు ఎనిమిది గంటల పని దినం కోసం సరైన వేతనం కోసం సమ్మె జరుగుతున్న, ముఖ్యంగాబిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 చట్టాలను నాలుగు కోడ్స్ విభజించి కార్మిక వర్గానికి పూర్తిగా అన్యాయం, చేస్తుంది. 2014 తెలంగాణ ఏర్పడి నుంచి ఇప్పటివరకు ఏ పాలక ప్రభుత్వాలు ఎగువ మానేరును పట్టించుకున్న పాపాన పోలేదు కాబట్టి తక్షణమే ఎక్కువ మానేరులో ఉన్న పూడికను తీసి రైతాంగానికి ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు.

## మృతుని కుటుంబానికి వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** స్థానిక సంజయ్ నగర్ కు చెందిన కండె రామస్వామి ఇటీవల ప్రమాదంలో కాలు కోల్పోగా చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి స్పందించారు. పార్టీ నాయకులను మృతుడు రామస్వామి ఇంటికి శుక్రవారం పంపించారు. కుటుంబానికి బాసటగా 10, 000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.నియోజకవర్గ పరిధిలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో సేవా కార్యక్రమాలు చేస్తూ తన కంటూ ప్రత్యేకతను చాటుకున్నారు.ఇదే క్రమంలో పార్టీ శ్రేణులతో పాటు సామాన్య ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు ఉన్న నేనున్నానంటూ ఆపన్న హస్తం అందిస్తున్నారు.కుటుంబ పెద్ద ను కోల్పోయిన కుటుంబ సభ్యులను కలిసి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఓదార్చారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్, పార్టీ నాయకులు జాహిద్ పాషా, కోదండ రామాలయం ఆటో యూనియన్ అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్, రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు ఈర్ల ఐలయ్య, బీఆర్ఎస్ నాయకులు పల్లె సురేందర్, ఉన్నారు.

## అర్జీ -3 ఏరియాలో ఘనంగా మేడే ఉత్సవాలు

**ప్రజాపక్షం/రామగిరి :** అర్జీ3 ఏరియా లోని ఏఐటీయూసీ యూనియన్ ఆఫీస్ కే కేపీల్ మహేంద్ర భవన్ లో బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్ సి రెడ్డి గఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహిచారు.ఈ కార్యక్రమనీ కి ముఖ్య అతిథి గా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వైవి. రావు,హాజరై జెండా ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో సింగరేణి కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమైనది కార్మికుల శ్రమ దేశ అభివృద్ధికి పునాది అని కార్మికుల శ్రమ త్యాగం తో బొగ్గు ద్వారా దేశానికి విద్యుత్ ఉత్పత్తి అవుతుందని కార్మికుల హక్కుల కోసం ఎల్లవేళలా ఏఐటియుసి యూనియన్ పోరాడుతుందని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కార్మికులకు హక్కులు కల్పించాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రెటరీ జూపాక. రామచందర్ , వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి ,అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డిటీ.రావు గారు ఏఎల్పి ఫిట్ సెక్రటరీ గంగాధర్ ,ఓసి టు ఫిట్ సెక్రటరీ సురేష్,నాన్ పరేషన్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్,ఫిట్ సెక్రెటరీ శ్రీనివాస రాజు,అన్ని గనుల డిపార్ట్మెంట్ ల యూనియన్ డెలిగేట్స్, ముఖ్య కార్యకర్తలు,కార్మికులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్‌జి-3 జిఎం

**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.వారు మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.03 లక్షల టన్నులు అనగా 95 శాతం బొగ్గు ఉత్పత్తి, తో పాటు, కంపనీ డిపార్ట్మెంట్ షావల్స్ కు నిర్దేశించిన 11.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 11.49 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 100 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 5.82 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ ఏప్రిల్ నెలలో ఓ.సి.పి1 గనికి నిర్దేశించిన 0.45 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 0.61 లక్షల టన్నులు అనగా 136 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 2.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.42 లక్షల టన్నులు అనగా 88 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు.వేసవి కాలం తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను తూచ తప్పక పాటించాలని,ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

## గ్రామాల్లో 'మే' డే



**ప్రజాపక్షం/ముత్తారం :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని గ్రామ గ్రామాన వేడుకలు మిన్నంటాయి. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలుచోట్ల కార్మిక నాయకులు ఎర్రజెండాలను ఆవిష్కరించి, మేడే అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. కార్మికుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో ఆయా సంఘాల ప్రతినిధులు, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొని మేడే సందేశాన్ని చాటిచెప్పారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, వారి సంక్షేమమే ధ్యేయంగా పోరాటాలు సాగాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## పరకాల నుండి ఓడేడ్‌కి ఆర్‌టిసి బస్సు నడపాలి

### ఓడేడు సర్పంచ్ విన్నపం

**ప్రజాపక్షం/ముత్తారం :** పరకాల డిపో నుండి కాల్వపల్లి మీదుగా ఓడేడు గ్రామానికి ప్రతి రోజూ రెండు ట్రిప్పుల బస్సు సౌకర్యం కల్పించాలని ముత్తారం మండలం ఓడేడు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి పరకాల డిపో మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, రైతులు,సాధారణ ప్రయాణికులు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను డిఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ,త్వరలోనే ఈ మార్గంలో బస్సు సర్వీసును ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

## కార్మిక మంత్రి చేతుల మీదుగా శ్రామిక శక్తి అవార్డు

### అందుకున్న కోట రవీందర్ రెడ్డి

**ప్రజాపక్షం/రామగిరి :** శుక్రవారం మే డే సందర్భంగా సింగరేణిలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తూ, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ కార్మిక నేతగా గుర్తింపు పొందిన కోట రవీందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక "శ్రామిక శక్తి అవార్డు"కు ఎంపికయ్యారు.ఈ అవార్డును హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా రాష్ట్ర కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా స్వీకరించారు.ఈ సందర్భంగా కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రామిక శక్తి అవార్డు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ గౌరవానికి కారణమైన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ మినిమమ్ వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు, ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.కార్మిక రంగంలో ఇప్పటివరకు చేసిన పోరాటాలు కార్మికుల సమస్యల పరిష్కారానికి దోహదపడ్డాయని, ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమం కోసం మ రింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే తనకు ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించిన ఐఎన్టియుసి కార్యకర్తలు, నాయకులు అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలి

### జిల్లా వ్యవసాయ అధికారిని జె.భాగ్యలక్ష్మి



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి జె.భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం కొత్తపల్లి రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయాధికారిణి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాబోయే వానాకాలం సీజన్ దృష్ట్యా రైతులు నాణ్యమైన ,ధృవీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు లైసెన్స్ కలిగిన విత్తన విక్రయ కేంద్రాల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి తప్పనిసరిగా బిల్ తీసుకోవాలని తెలిపారు. తక్కువ యూరియా వాడాలని, సాగు ఖర్చును తగ్గించుకోవాలని, నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. అవసరం మేరకు రసాయనాలను వినియోగించి ప్రకృతిని రక్షించాలని సూచించారు. పంట మార్పిడి పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందాలన్నారు. మార్కెట్‌కు గిరాకీ ఉన్న పంటలను ఎంపిక చేసుకుని అధిక ఆదాయాన్ని పొందాలన్నారు. పొలాస ఆర్‌ఎస్ఎస్ శాస్త్రవేత్త డా.మధుకర్ మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలన్నారు. వరిలో సాగు చేసే వరి రకాలను వివరించారు. సహాయ వ్యవసాయ సంచాలకుడు కె.రణధీర్ రెడ్డి ఆయిల్ ఫామ్ పంట సాగు విధానాలను వివరించారు. ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ చత్రునాయక్, మండల వ్యవసాయ అధికారి కె.సంతోష్ కుమార్, ఏఈవో రాము, డిసిఎస్ వాలంటీర్ విహెచ్ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## ఎర్రజెండాతోనే కార్మికుల హక్కుల సాధన



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** ఎనిమిది గంటల పని దినాలు, శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని వీరోచితంగా జరిగిన చికాగో కార్మిక వర్గ పోరాటమే ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచి అని ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల హక్కులు, చట్టాలను కాపాడేది ఒక్క ఎర్రజెండాయేనని సిపిఐ చిగురుమామిడి మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివ అన్నారు. 141 మేడే సంధర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం చిగురుమామిడి మండలం ఒగులాపూర్ గ్రామంలో సిపిఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎర్రజెండాను సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివ ఎగురవేసి మాట్లాడారు. చికాగో స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు మేడే జరుపుకుంటున్నారని, నాటి నుంచి నేటి వరకు ప్రపంచ దేశాలతో శ్రమను నమ్ముకుని జీవిస్తున్న అన్ని వర్గాల వారు జరుపుకునే ఏకైక పండుగ మేడే అన్నారు. వారి పోరాట స్ఫూర్తితోనే దేశంలో కార్మికులు, కార్మిక సంఘాలు, సిపిఐ కార్మిక వర్గ శ్రేయస్సు కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నాయన్నారు. నేటికీ కార్మికుల హక్కులు, వేతనాలు పెంచాలని, వారి చట్టాలను రక్షించుకోవడం కోసం ఎర్రజెండా పోరాటాల ఉనికి ర్వహిస్తుందన్నారు. బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగంలోని అనేక చట్టాలను మార్చాలని తీవ్ర ప్రయత్నం చేస్తూ కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. వాటిని కాపాడుకోవడానికి కార్మికులంతా ఏకమై బిజెపి ప్రభుత్వ పాలనపై ఉద్యమిస్తూ పాలకులకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు బోయిని మొండయ్య, కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి, సిపిఐ నాయకులు ముస్కు మహేందర్ రెడ్డి, గట్టు మదు, బద్దం కొమురెల్లా రెడ్డి, బోయిని రాజయ్య, జెల్ల హరీష్, ఇల్లందుల ఈశ్వరయ్య, నాయిని బాలయ్య, గాలిపెల్లి గంగారెడ్డి, జూపల్లి పోచయ్య, బోయిని కొమురయ్య, కవ్వంపల్లి బాలయ్య, గున్నా లక్ష్మ ణ్, ఎంద్ర అనిల్ తదితరులున్నారు.

## ఆన్‌లైన్‌లో విష విక్రయాలకు బ్రేక్

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** రాష్ట్రంలోని నిషేధిత పురుగు మందుల ఆన్‌లైన్ విక్రయాలపై తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ కఠిన చర్యలు చేపట్టింది. మానవ ఆరోగ్యానికి అత్యంత హానికరమైన పరాక్వాట్ సహా ఇతర విషపూరిత పురుగు మందులను ఈ కామర్స్ వేదికల ద్వారా విక్రయించరాదని ప్రముఖ సంస్థ అమెజాన్‌ను ఆదేశించింది. గురువారం కమిషన్ కార్యాలయంలో చైర్మన్ కోదండరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, అమెజాన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న విక్రయాలు, ప్రజల ఆరోగ్య సమస్యలపై చర్చించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికూ నిషేధించిన ప్రమాదకర రసాయనాలు మార్కెట్‌లో అందుబా టులో ఉండడంపై చైర్మన్ ఆందోళన వ్యక్తం చేశారు. పరాక్వాట్ వంటి రసాయాల విక్రయాలను తక్షణమే నిలిపివేయాలని సూచించారు. దీనికి స్పందించిన అమెజాన్ ప్రతినిధులు తమ జాబితా నుంచి నిషేధిత ఉత్పత్తులను తొలగిస్తామని హామీ ఇచ్చారు. డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి పోరాట పలితం, కమిషన్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని వన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి స్వాగతించారు. పరాక్వాట్ వంటి విషపూరిత పురుగు మందులను పూర్తిగా నిషేదించాలని కోరుతూ ఆయన గత కొంతకాలంగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపిలకు వినతి పత్రాలు అందజేస్తూ నిరంతర పోరాటం చేస్తున్నారు. అసెంబ్లీలోనూ ఈ అంశం చర్చకు వచ్చేలా ఆయన విశేష కృషి చేశారు. ఆన్‌లైన్ విక్రయాలపై నియంత్రణ విధించడం సానుకూల పరిణామమని, ఇది రైతులు, ప్రజల ఆరోగ్య రక్షణకు దోహదపడుతుందని డాక్టర్ మహేష్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## మత్స్యకారులందరూ మే 23లోపు ఎన్‌ఎఫ్‌డిపి పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలో గల మత్స్య సహకార సంఘాలలో సభ్యత్వం పొందిన మత్స్యకార సభ్యులందరూ తప్పనిసరిగా 23–05–2026 లోగా ఎన్‌ఎఫ్‌డీపీ (నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్‌ఫాం) పోర్టల్‌లో తమ పేరును నమోదు చేసుకోవాలని జిల్లా మత్స్య శాఖాధికారి పి. నరేష్ కుమార్ నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం ద్వారా మత్స్యశాఖకు సంబంధించిన అన్ని పథకాల లబ్ధి పొందేందుకు ఎన్‌ఎఫ్‌డీపీ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వారే అర్హులవుతారని ఆయన పేర్కొన్నారు. గడువులోగా నమోదు చేయించుకోని సభ్యులకు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ (జిఎఐఎస్) పథకం వర్తించదని స్పష్టం చేశారు.జిల్లాలోని ప్రతి మత్స్యకార సభ్యుడు నిర్దిష్ట గడువులోగా ఎన్‌ఎఫ్‌డీపీ పోర్టల్‌లో నమోదు చేసుకుని, మత్స్యశాఖ చేపట్టే పథకాలతో పాటు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ (జిఎఐఎస్) పథకం ద్వారా లబ్ధి పొందాలని జిల్లా మత్స్యశాఖాధికారి ఆ ప్రకటనలో కోరారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంటలో హమాలీ, దాడ్వాయి, అర్థిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, మున్సిపల్ చైర్మన్ మొలుగూరి ప్రశాంత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మార్కెట్ ఆవరణలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హమాలి సంఘం కార్యాలయం ముందు ఎర్రబెల్లి రాజేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కందాల తిరుపతి, దేవస్థానం డైరెక్టర్ మారుతి రామ్ రెడ్డి, అశోక్, కొడాలి రవి మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో కార్మికుల శ్రమ మరువలేనిది

### బిఆర్ఎస్ నగర అద్యక్షుడు చల్ల హరిశంకర్

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** దేశం అబివృద్ధి పథకంలో ముందుకు వెళ్లడంతో కార్మికుల శ్రమ మరువ లేనిదని బిఆర్ఎస్ నగర అద్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు. మేడే పురస్కరించుకుని బిఆర్ఎస్ కార్మిక విభాగం ఆద్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మ ణ్ రావు, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ హాజరై గులాబీ జెండాను ఆవిష్కరణ చేసి కార్మికులకు మిఠాయిలను తినిపించారు. ముఖ్య అతిధిలు మాట్లాడుతూ చికాగో నగరంలో అమరులైన కార్మికులకు స్మృతిగా మేడే దినోత్సవం ఏర్పడిందన్నారు. నగరంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బొంకూరి రాములు, ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాస్‌రెడ్డి, హమాలీ సంఘం ఆద్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు, బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కార్మికుల కోసం ఎన్నో సంక్షేమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## ఎహెచ్ టియు ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు అవగాహన

**ప్రజాపక్షం/మానకొండూర్ :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని అన్నారం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు (ఏహెచ్‌టియు) మానవ అక్రమ రవాణా యూనిట్ ఇంచార్జ్ ఎస్సై సురేందర్ గ్రామం, మండలంలో (ఆంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) మానవులను అక్రమంగా తరలించడం గురించి, సెక్సువల్ అరాస్మెంట్ , భిక్షాటన చేయించడం, పిల్లలతో లేబర్ పనులు చేయించడం, అవయవాల దోపిడీ, చైల్డ్ మ్యారేజ్, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఇందులో సుమారుగా 100 మంది ఉపాధి కూలీలు ఉన్నారు.

## పదిలో జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన చల్లూరు విధ్యార్థి విష్ణు

**ప్రజాపక్షం/వీణవంక:** కరీంనగర్ జిల్లా పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్లూరు విద్యార్థి ఇ.విష్ణు 575 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచాడని మండల విద్యాధికారి ఎస్.శోభారాణి తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్లూరులో 30 మంది విద్యార్థులు 500పైన మార్కులు సాధించారని ప్రధానోపాధ్యాయులు డి.సంపత్ కుమార్ ఆచార్యులు తెలిపారు. ఈ సంధర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.సంపత్ కుమార్, తహసీల్దార్ రాజమల్లయ్య, ఎస్సై ఆవుల తిరుపతి, ఎంపిడివో శ్రీధర్ గౌడ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## రుయ్యాడిలో ఘనంగా చండీ మహాయజ్ఞం



**ప్రజాపక్షం/తలమడుగు:** మండలంలోని రయ్యాడి గ్రామంలో విజయడెయిరీ మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో రెండు రోజులుగా నిర్వహించిన చండీ మహా యజ్ఞం శుక్రవారం పూర్ణహుతితో ముగిసింది. లోక కల్యాణం, గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ ఈ యజ్ఞాన్ని నిర్వహించినట్లు భూమారెడ్డి తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు.పోతారెడ్డి, మోతే శ్రీనివాస్, కేదారేశ్వరరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, అయ్యన్న పాల్గొన్నారు.

## కార్మికుల ఆరోగ్య పరిరక్షణ మా బాధ్యత

### చైర్‌పర్సన్ బండారి అనూష



**ప్రజాపక్షం/మావల:** పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రాధాన్యతని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష తెలిపారు. మేడే సందర్భంగా శుక్రవారం ఆమె తన సొంత నిధులతో కొనుగోలు చేసిన సబ్బులు, నూనె, బెల్లం, చెప్పులను ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి కార్మికులకు పంపిణీ చేశారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచుతున్న కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీష్‌గౌడ్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన సేవలు అందించాలి

### ఐటిడిఎ పిఒ మంద మకరంద

**ప్రజాపక్షం/ఉట్నూర్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఐటీడీఏ పీఓ మంద మకరంద ఆదేశించారు. శుక్రవారం ఆయన దంతనపల్లి, షాంపూర్ ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, రోగులతో మాట్లాడారు. మందుల నిల్వలు, రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు ప్రజలకు సమర్థవంతంగా అందేలా చూడాలన్నారు. అనంతరం దంతనపల్లి గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకొని, పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## ప్రపంచానికి శాంతిని పంచిన మహనీయుడు బుద్ధుడు

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్:** ప్రపంచానికి శాంతి, కరుణను చాటిన మహనీయుడు గౌతమ బుద్ధుడని భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞాకుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో 2570వ బుద్ధ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌక్ వద్ద ధమ్మ ధ్వజారోహణ చేసిన అనంతరం అశోక బుద్ధ విహార్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధుడు జన్మించిన, జ్ఞానోదయం పొందిన వైశాఖ పూర్ణిమ అత్యంత పవిత్రమైన రోజన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విఠల్




బుక్తే, భీమ్‌రావు వాగ్మారే, దడసాహెబ్ జాభాడే, సుదీర్శన్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం / సిర్పూర్:** ప్రపంచానికి శాంతి, అహింస మార్గాలను బోధించిన మహానుభావుడు భగవాన్ బుద్ధుడని మాజీ శాసనసభ్యులు కోనేరు కోనప్ప కొనియాడారు. సిర్పూర్ మండలంలోని బుద్ధ విగ్రహ ప్రాంగణంలో బుద్ధుని 2570వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తన సతీమణి రమాదేవితో కలిసి బుద్ధుని విగ్రహానికి పుష్పమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం కోనప్ప మాట్లాడుతూ నేటి సమాజానికి బుద్ధుని బోధనలు అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. యువత నైతిక విలువలను అలవరచుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పూజ్య భిక్షు సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో గాయకులు నరేష్, దీపాలి



ఇందర్ భక్తి గీతాలతో అలరించారు. ఉదయం భిక్షాలి (భోజన వసతి) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద బుద్ధుని విగ్రహం ఏర్పాటు చేసినందుకు ఈ సందర్భంగా స్థానికులు కోనప్పకు కృతజ్ఞతలు తెలిపారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తే లక్ష్యం

### జిఎం మునిగంటి శ్రీనివాస్

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:** రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యంగా ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశిత లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం ఆర్కే 5 భూగర్భ గనిలో క్షేత్రస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది ఏరియా నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోలేకపోయామని ఈసారి మొదటి రోజు నుంచే నూటికి నూరు శాతం ఉత్పత్తి సాధన దిశగా అడుగులు వేయాలన్నారు. ఉత్పత్తి, ఉత్పాదకత, యంత్రాల వినియోగంపై ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. ఉద్యోగుల ఉపాధి కల్పనకు భూగర్భ గనులే మూలాధారమని జిఎం పేర్కొన్నారు. గనుల జీవితకాలం పెంపుతో పాటు అందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రొడక్షన్ టార్గెట్ సాధించాలన్నారు. ఆర్కే 5 గని ఏప్రిల్ మాసంలో 103



శాతం ఉత్పత్తి సాధించడం శుభసూచకమని కొనియాడారు. అంతకుముందు డిజిఎం రాజన్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గత ఏడాది వివరాలు, యంత్రాల వినియోగంపై సమీక్షించారు. గ్రూప్ ఏజెంట్ ఎన్.శ్రీధర్ గని మేనేజర్ సుధీర్ కుమార్ ఝా గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైద గ్రూప్ ఇంజనీర్ భట్టాచార్య డిజిఎం రాజన్న సేఫ్టీ ఆఫీసర్ శివయ్య పిట్ సెక్రటరీ నర్సింగ్ రావ్ అసిస్టెంట్ మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణహిత బరాజ్ నిర్మాణ ప్రాంతం పరిశీలన

**ప్రజాపక్షం/కౌటాల:** కౌటాల మండలం తుమ్మిడిహెట్టి గ్రామం వద్ద ప్రాణహిత నదిపై ప్రతిపాదిత బరాజ్ నిర్మాణ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ హరిత అధికారులతో కలిసి పరిశీలించారు. బరాజ్ నిర్మాణం ద్వారా లభించే నీటి నిల్వ సామర్థ్యం, సాగునీటి ప్రయోజనాలు, ముంపునకు గురయ్యే భూముల వివరాలను ఆయన ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించనున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్పి నితిక పంత్ ఎమ్మెల్సీ దండే విఠల్ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



## టెన్త్ టాపర్‌కు సన్మానం

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సువర్ణ అనే విద్యార్థినిని సిర్పూర్ శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు సన్మానించారు. సిర్పూర్ ఆశ్రమ బాలికల పాఠశాలలో చదువుతున్న ఆమె 600 మార్కులకు గాను 537 మార్కులు సాధించి డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఇటిక్యాల పహాడ్ గ్రామానికి చెందిన గుర్నులే నాగేష్ కుమార్తె అయిన సువర్ణను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్యార్థినిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో డిటిడబ్ల్యూఓ రమాదేవి, హెడ్ మాస్టర్ కన్నయ్య, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నవదుర్గ మాత ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/తలమడుగు:** మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలిసిన నవశక్తి దుర్గమాత 16వ ఆలయ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవార్చుకోవాలని, గ్రామస్థులందరూ కలిసికట్టుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట వెంకటేష్, నాయకులు పల్లవి, రాగి రాంకిషన్, ప్రేమ్‌సింగ్, ఆలయ పూజారి సుభాష్ మహారాజ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సేవలు అభినందనీయం

### ఎంపిఓ అవినాష్ కుమార్



**ప్రజాపక్షం/తలమడుగు:** గ్రామ పంచాయతీ కార్యదర్శుల బాధ్యతలు చాలా క్లిష్టమైనవని మండల పంచాయతీ అధికారి అవినాష్ కుమార్ అన్నారు. శుక్రవారం సుంకిడిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్యదర్శుల కృషి అభినందనీయమన్నారు. అంకితభావంతో పనిచేసినప్పుడే అధికారులకు గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అనంతరం కోసాయి పంచాయతీ కార్యదర్శి మేకల పొచ్చన్న దంపతులను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ మగ్గిడి నర్సమ్మ, పంచాయతీ కార్యదర్శులు అనిల్, వినోద్, శివకుమార్, సచిన్ పాల్గొన్నారు.

## పిల్లల సంరక్షణలో అలసత్వం వహించొద్దు

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ప్రజాపక్షం/ఆదిలాబాద్‌అర్బన్:** పిల్లల సంరక్షణలో ఎటువంటి అలసత్వం వహించకూడదని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శిశు గృహలో అదనపు భవనాన్ని పరిశీలించిన ఆయన, చిన్నారుల ఆరోగ్యంపై ఆరా తీశారు. అర్హులైన పిల్లలను సకాలంలో దత్తత పంపించేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బాలలకు క్రీడా వస్తువులను పంపిణీ చేసి, సేవలు అందిస్తున్న సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మిల్కా, అధికారులు రాజేంద్రప్రసాద్, స్వామి, రమేష్ పాల్గొన్నారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

### సర్పంచ్ వెల్మ నారాయణరెడ్డి

**ప్రజాపక్షం/తలమడుగు:** విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని కజర్ల సర్పంచ్ వెల్మ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కజ్జర్ల గ్రామ పంచాయతీలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగన్న, కార్యదర్శి శోభారాణి, వార్డు సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై షీ టీం అవగాహన



ప్రజాపక్షం / కాగజ్ నగర్: మహిళలు, పిల్లలు వేధింపులకు గురైనప్పుడు వెంటనే షీ టీంను సంప్రదించాలని షీ టీం ఇన్చార్జి సునీత కోరారు. ప్రజా పాలన – ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు శుక్రవారం కాగజ్ నగర్ పట్టణంలోని మధుర హాస్పిటల్ తో పాటు శివపురం, ఇస్గావ్ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల భద్రత, చిన్నపిల్లల రక్షణ, లింగ సమానత్వం, సైబర్ నేరాలు, బాల్య వివాహాల నివారణ తదితర అంశాలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. బిఎన్ఎస్ చట్టం గురించి వివరించిన షీ టీం బృందం అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సహాయం కోసం డయల్ 100, 112 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ మోసాల నివారణకు 1930, బాలల రక్షణకు 1098 హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నాచగిరి, గ్రామస్తులు, షీ టీమ్ సిబ్బంది రమాదేవి, శ్రీనివాస్, సునీత పాల్గొన్నారు.

# ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

ప్రజాపక్షం/కౌటాల: కౌటాల మండలం తుమ్మిడిహెట్టి గ్రామం ప్రాణహిత నది సమీపంలోని బుద్ధ మందిరంలో భగవాన్ బుద్ధుడి 2570వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుద్ధుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన బుద్ధుని బోధనలు అనుసరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్ జిల్లా కలెక్టర్ హరిత జాయింట్ కలెక్టర్ డేవిడ్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కర్ణమామిడి పంచాయతీలో డిపిఓ తనిఖీ

జిల్లా పంచాయతీ అధికారి డి.వెంకటేశ్వర రావు

ప్రజా పక్షం/ హాజీపూర్: హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామ పంచాయతీని శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి డి.వెంకటేశ్వర రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించి తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని ఆదేశించారు. నర్సరీ పల్లె ప్రకృతి వనంలోని మొక్కలను సంరక్షించాలని సెగ్రిగేషన్ షెడ్‌లో ఎరువు తయారీని ప్రోత్సహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు కల్పిస్తున్న వసతులను పరిశీలించి పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఏ.సుమన్ సర్పంచ్ బొడ్డు భూమన్న కార్యదర్శి శ్వేత సిబ్బంది పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లు కార్మికుల పాలిట ఉరితాళ్లు

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్




ప్రజాపక్షం / రెబ్బన: కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే కుట్ర అని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ విమర్శించారు. శుక్రవారం రెబ్బన మండల కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జెండాను మండల అధ్యక్షుడు రాచకొండ రమేష్ ఆవిష్కరించారు. అనంతరం బోగే ఉపేందర్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ 29 కార్మిక చట్టాలను సమాధి చేసిందని మండిపడ్డారు. 8 గంటల పని దినం హక్కును కాలరాస్తూ 12 గంటల వెట్టిచాకిరీని చట్టబద్ధం చేయడం దుర్మార్గమన్నారు. హైర్ అండ్ ఫైర్ విధానం వల్ల ఉద్యోగ భద్రత ఉండదని, సమ్మె చేసే హక్కును కూడా కేంద్రం లాగేసుకుంటోందని ధ్వజమెత్తారు. తక్షణమే ఈ నల్ల చట్టాలను రద్దు చేయాలని, లేని పక్షంలో పార్లమెంటును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షుడు రాచకొండ రమేష్, కార్యదర్శి రత్నం దేవాజి, నాయకులు వెంకటేష్, సునీల్, శంకర్, ప్రవీణ్, లక్ష్మీ, శోభ పాల్గొన్నారు.

# నిమ్మకాయలు మస్తు ఫిరం..

కిలో రూ.250, ఒక్క కాయ రూ.10

ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లాలో ఎండలు తీవ్రతతో పాటు నిమ్మకాయ ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. సామాన్యుడు నిమ్మకాయను ముట్టుకోవాలంటేనే జంకే పరిస్థితి నెలకొంది. వేసవి కాలం వచ్చిందంటే చాలు. దాహార్తిని తీర్చుకోవడానికి అందరూ నిమ్మరసం వైపు మొగ్గు చూపుతారు. కానీ ఈ ఏడాది నిజామాబాద్ మార్కెట్‌లో నిమ్మ ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు తోడు, దిగుబడి తగ్గడంతో ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి.ప్రస్తుతం నిజామాబాద్ బహిరంగ మార్కెట్‌లో నిమ్మకాయల ధరలు సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోయాయి. నాణ్యతను బట్టి కిలో నిమ్మకాయలు రూ. 200 నుంచి రూ. 300 వరకు పలుకుతున్నాయి. చిన్నపాటి దుకాణాల్లో ఒక్కో నిమ్మకాయను రూ. 10 చొప్పున విక్రయిస్తున్నారు. హోల్‌సెల్ మార్కెట్‌లో సుమారు 25కిలోలు ఉన్న ఒక బస్తా ధర రూ. 7,500 నుంచి రూ. 9,000 వరకు ఉంది. కిలోల బస్తా ధర సుమారు రూ. 3,000 పలుకుతోంది.





**ధరల పెరుగుదలకు కారణాలు..**

ఎండల తీవ్రత పెరగడంతో నిమ్మరసానికి గిరాకీ ఒక్కసారిగా పెరిగింది. సామాన్యులతో పాటు జ్యూస్ సెంటర్లు, హోటళ్ల నుంచి డిమాండ్ అధికంగా ఉంది. వాతావరణ మార్పుల వల్ల తోటలో నిమ్మ దిగుబడి గణనీయంగా తగ్గింది. మార్కెట్‌కు వచ్చే లోడు తక్కువగా ఉండటంతో ధరలపై ప్రభావం పడింది. గతంలో పద నుంచి 20నిమ్మ కాలు రూ. 20 కే దొరికేవి. కిలో రూ. 4060 మధ్య దొరికే నిమ్మకాయలు ఇప్పుడు వందల్లో పలుకుతున్నాయి. ఒక్క నిమ్మకాయ రూ. 10 అంటే అది విలాసవస్తువులా మారిపోయింది. ఎండలో ఉపశమనం కోసం నిమ్మరసం తాగుదామంటే జేబు ఖాళీ అవుతోందని స్థానిక వినియోగదారులు వాపోతున్నారు. వర్షాలు పడి దిగుబడి పెరిగే వరకు నిమ్మ ధరలు తగ్గే సూచనలు కనిపించడం లేదని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# ఘనంగా బొర్ర గణేష్ ఆలయ 13వ వార్షికోత్సవం

ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని చెరువు కట్టపై స్వయంభూగా వెలిసిన బొర్ర గణపతి ఆలయ 13వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అతి పురాతనమైన స్వయంభూగా వెలిసిన బొర్రన్నకు అర్చకుల మంత్రోచ్ఛరణలతో భక్తిశ్రద్ధలతో అభిషేకం, పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం ఆరు గంటలకు ఆలయంలో గణపతికి అభిషేకం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఆలయ కమిటీ సభ్యులు, బాబు కిరణ్, మాణిక్యం, శంకర్, రవి, దయాకర్, ప్రవీణ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లు అమలు చేయడమంటే యజమానులకు హక్కులు కల్పించడమే



ప్రజాపక్షం/ నిజామాబాద్ : లేబర్ కోడ్లు అమలు చేయడమంటే యజమానులకు హక్కులు కల్పించడమేనని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య అన్నారు. శుక్రవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో 14వ మేడే ను ఘనంగా నిర్వహించి ప్రభుత్వ నుంచి 140 ఫీట్ల ఏఐటియుసి జెండాతో భారీ ప్రదర్శన బస్టాండ్,



ఖలీల్‌వాడీ చౌరస్తా భగత్‌సింగ్ చౌరస్తా మీదుగా ప్రభుత్వ మెడికల్ కళాశాల వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్మికవర్గం భవిష్యత్తు పోరాటానికి సిద్ధం కావలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు చక్రపాణి, భాగ్యలక్ష్మీ , హన్మాండ్లు, కవిత, అనిల్, దేవేందర్, ఫిరోజ్‌అలీ, భానుచందర్, రాధకుమార్, అంజయ్య, నరేష్, గోవర్ధన్, ప్రసాద్, నర్సయ్య, గణేష్, నవీన్, చిన్నబాయి పాల్గొన్నారు.

# తరాలు మారినా తీరని తాగునీటి కష్టాలు

బుగ్గ రామన్నగూడెం గిరిజనుల ఆవేదన



ప్రజాపక్షం / తిర్యాని: తరాలు మారుతున్నా తమ తాగునీటి కష్టాలు మాత్రం తీరడం లేదని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలం బుగ్గ రామన్నగూడెం కోలం గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేలిమల పంచాయతీ పరిధిలోని ఈ గూడెంలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా కూడా తమకు సరైన నీటి సరఫరా అందడం లేదని, ట్యాంకుల్లో పురుగులు వస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఉన్న ఏకైక బోరు బావి పని చేయకపోవడంతో గిరిజనులు చేలిమల ప్రాజెక్టు సమీపంలో కుంటలు తవ్వుకుని నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. జిల్లాలో బోరు బావులు వేయకుండానే బిల్లులు తీసుకున్నట్లు వార్తలు వస్తుండటంతో, తమ గూడెం పేరుతో కూడా నిధులు దుర్వినియోగం అయ్యాయా అని గిరిజనులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గూడెంలో బోరు వేయించడంతో పాటు రోడ్డు, విద్య, వైద్య సదుపాయాలు కల్పించాలని వారు కోరుతున్నారు.

# మున్సిపల్ కార్మికులకు ఘన సత్కారం



ప్రజాపక్షం/రామకృష్ణాపూర్: ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తవకల్ పాఠశాలలో శుక్రవారం మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ అజీజ్ మున్సిపల్ కార్మికులను పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఐక్యత కోసం మేడే ఎంతో ప్రాముఖ్యత కలిగిందని వివరించారు. 1886లో చికాగోలో కార్మికుల పోరాటం ఫలితంగానే ఎనిమిది గంటల పని విధానం అమలులోకి వచ్చిందని గుర్తుచేశారు. మున్సిపల్ కార్మికులు నిత్యం ప్రజల సేవలో నిమగ్నమై శ్రమిస్తున్నారని వారి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. సమాజం కోసం కష్టపడుతున్న కార్మికులను గౌరవించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహంకాళి శ్రీనివాస్ గాల సమ్మయ్య సుధాకర్ సాగర్ రెడ్డి ఎల్లయ్య పుల్లూరి కళ్యాణ్ సత్యపాల్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ బాక్సింగ్ శిక్షణ శిబిరం ప్రారంభం

ప్రజాపక్షం / కాగజ్ నగర్: కాగజ్‌నగర్ పట్టణంలోని ఎఫ్ కాలనీ, సిర్పిల్క్ ప్రాంతంలో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి బాక్సింగ్ శిక్షణ శిబిరాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగీర్ అహ్మద్ ప్రారంభించారు. ఈ శిబిరం ఏప్రిల్ 30 నుంచి మే 31 వరకు కొనసాగుతుందని బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేముల మధు తెలిపారు. యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఈ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా కోచ్‌లు సాయి కుమార్, శివ, వంశీ, రాజశేఖర్ క్రీడాకారులకు మెలకువలు నేర్పిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జయేందర్, బాక్సింగ్ చైర్మన్ శివ నాయర్, కార్యదర్శి మధుర్ శేఖర్, సభ్యులు అల్లాడి రాజు, అబ్బాస్ ఖాన్, వాసీమ్, రాకేష్‌పాల్గొన్నారు.



## కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన పెరగాలి

**అదనపు కలెక్టర్ డి. వేణు**

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన పెరగాలని అదనపు కలెక్టర్ డి. వేణు అన్నారు.శుక్రవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ డి. వేణు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.మే డే సందర్భంగా అన్ని ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి శాఖలో పనిచేసే ఉద్యోగులందరూ శ్రామికులేనని, మనందరం శ్రమజీవులమేనని పేర్కొన్నారు.శ్రామిక హక్కులు, ప్రయోజనాలు పోరాటాల ద్వారానే సాధ్యమయ్యాయని తెలిపారు. 1886లో చికాగోలో జరిగిన ఉద్యమాల అనంతరం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఏర్పడిందని చెప్పారు.భారతదేశంలో 1923 నుండి మే డే వేడుకలు నిర్వహిస్తున్నామని వివరించారు.జిల్లాలోని శ్రామిక సంఘాలకు కార్మిక శాఖ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై మరింత అవగాహన కల్పించాలని కోరారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కార్మికులకు కూడా ప్రభుత్వ పథకాల లబ్ది అందేలా చూడాలని సూచించారు.కనీస వేతనాల చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలని, జిల్లాలోని సింగరేణి, ఆర్ఎఫ్సీఎల్, ఎన్టీపీసీ, కేశోరం వంటి పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కార్యక్రమం అనంతరం మే డే పురస్కారాలను కార్మికులకు అందజేశారు. సహాయ కార్మిక కమిషనర్ వెంకటరమణ, జిల్లా సహాయ కార్మిక అధికారి మొహమ్మద్ రఫీ,జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్,జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సన్మానం

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామానికి చెందిన కోనాపూర్ హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థులు బుధవారం విడుదలైన ఫలితాలలో మెరుగైన ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ కొలపాక రాధ రాజు అన్నారు. ఈ మేరకు శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో ముద్దం హర్షిత 561, జుంబర్తి నవత 554, చొప్పరి శ్రావ్య 543, కాంపెల్లి కీర్తన 542, చిలుకు హర్షిణి 540 విద్యార్థులను శాలువాతో సత్కరించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరింతగా రాణించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సూర్య గ్లోబల్ స్కూల్ లో పదవ తరగతి చదివిన గ్రామ సర్పంచ్ కొలపాక రాధ రాజు కూతురు కొలపాక శ్రీవల్లి 566 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చింది. విద్యార్థిని శ్రీవల్లిని పలువురు నాయకులు అభినందించారు. జిపివో శంకరయ్య, వార్డు సభ్యులు చిరంజీవి, రాజేష్, జ్యోతి, విజయ, లచ్చం, నాయకులు బొద్దుపల్లి రాజన్న, శంకర్, శ్రావణ్, రాయమల్లు, నర్సయ్య, పిల్లల తల్లిదండ్రులు ఉన్నారు.

## ఉచిత ఫౌండేషన్ కోర్సు సద్వినియోగం చేసుకోవాలి :కలెక్టర్

**ప్రజాపక్షం/ నిజామాబాద్ :** తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్న ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ త్రిపాఠి సూచించారు. జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడలోని షెడ్యూల్ కులాల సమితి గృహంలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఫౌండేషన్ కోర్సును కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ఇప్పటివరకు పది బ్యాచ్‌లకు 800 మందికి శిక్షణనందించగా 199 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని ఎస్సీ స్టడీ సర్కిల్ నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం 11వ బ్యాచ్‌లో 93 మంది ఫౌండేషన్ కోర్సులో చేరారని వీరికి ఐదు నెలల పాటు ఉచిత భోజన వసతి సదుపాయాలతో నాణ్యమైన



శిక్షణనందించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రజిత, రాజగంగారాం, దేవిదాస్ పాల్గొన్నారు.

## కొండగట్టు హనుమాన్ పెద్ద జయంతి గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం లో జరగనున్న హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాల గోడపత్రికను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ఈఓ ఎస్ అంజనారెడ్డి తో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు.అనంతరం ఈవో మాట్లాడుతూ ఈ నెల 10 నుండి ప్రారంభమయ్యే హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలు 12 వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు.ఉత్సవాలు జరిగే మూడు రోజులు ఆలయ యజ్ఞశాలలో త్రైయాహ్నిక, త్రికుండాత్మక హోమాలు నిర్వహించనున్నట్లు,ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తికి స్నపన తిరుమంజనం, ప్రత్యేక అభిషేకం,ఊంజల్ సేవ ఘనంగా జరుపనున్నట్లు దీక్షామండపంలో హనుమాన్ దీక్షాస్వాములకు విరమణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అదేవిధంగా భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కొండగట్టు అంజన్న ఆలయంలో పారిశుద్ధ్య కార్మికుల దినసరి వేతనం రూ 295 నుండి 495 కు కొరగానే పెంచినందుకు దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు కు ధన్యవాదాలు తెలుపుతూ..పెంచిన వేతనాలు వారి కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని,5 పారిశుద్ధ్య కార్మికుల పోస్టులు మంజూరు చేయాలని కమీషనర్ ను కోరినట్లు తెలిపారు.ఆలయ ఈఓ ఎస్.అంజనారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,సర్పంచ్ ఆదిరెడ్డి సిరినీలం రవి స్థానాచారి కపిందర్,ప్రధాన అర్చక రామకృష్ణ,ఉపప్రధాన అర్చక చిరంజీవి,ఏ ఈఓ హరిహర్నాథ్ ,సుపరెండెంట్ సునీల్ పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్

**ప్రజాపక్షం /కొడిమ్యాల :** కొడిమ్యాల మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంతంలో ఉత్సాహంగా ప్రారంభమైన వేసవి శిక్షణ శిబిరం తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మరియు జగిత్యాల జిల్లా యువజన మరియు క్రీడల శాఖల సంయుక్త నిర్వహణలో నిర్వహిస్తున్న ఉచిత బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గడ్డం జీవన్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం నూతన క్రీడా పాలసీలో భాగంగానే భారత యువ ఛాంపియన్లను తయారు చేయాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా వేసవి శిక్షణ శిబిరాలతో పాటు అనేక ప్రత్యేక క్రీడా శిక్షణ కార్యక్రమాలను క్రీడాకారులకు అందించేందుకు రూపొందిస్తున్నదని గడ్డం జీవన్ రెడ్డి తెలిపారు. పట్టణ ప్రాంతాలకే పరిమితమైన షటిల్ బ్యాడ్మింటన్ లాంటి క్రీడను గ్రామీణ ప్రాంతాల్లో సైతం క్రీడాకారులు రాణించేందుకు వీలు కల్పించిన జిల్లా యువజన మరియు క్రీడా శాఖ జగిత్యాల జిల్లా అధికారికి మరియు షటిల్ బ్యాడ్మింటన్ క్రీడలో శిక్షణ అందిస్తున్న ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్య లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం నరసయ్య,వార్డు సభ్యులు నార్ల శ్రీజ సాయి,బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్,ఫిజికల్ డైరెక్టర్ బీరయ్య, కృష్ణంరాజు,ప్రవీణ్ ,సత్యానంద్,అనిల్ విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చూడాలి

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలులో జాప్యం లేకుండా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం రాఘవపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు.రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు ధర పొందాలని,కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని రైతులకు ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ తోట శ్రీనివాస్, ఉప సర్పంచ్ మద్దెల నరసయ్య, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుద్దు రాజ్ కుమార్, సురేష్ నరసయ్య తదితరులు ఉన్నారు.ఎమ్మెల్యే సంజయ్ పరామర్శ మండల కేంద్రం చెందిన పెద్దిరెడ్డి చిన్న ఎల్లయ్య ఇటీవలే మృతిచెం



దగా బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..సర్పంచులు తోట శ్రీనివాస్, చిట్యాల లక్ష్మణ్,నాయకులు డీలర్ మల్లయ్య సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షుడు బండి లింగస్వామి గౌడ్,నాయకులు ప్రేమ్,నల్ల రాజేశ్వర్, పెద్దిరెడ్డి లక్ష్మణ్,ఉయ్యాల లక్ష్మణ్,రాకేష్ తదితరులున్నారు.

## పోరాటాలతోనే కార్మికుల హక్కులు సాధ్యం

**ప్రజాపక్షం/ నిజామాబాద్ :** పోరాటాలతోనే కార్మికుల హక్కుల సాధ్యమని ప్రతిఒక్క చట్టం కూడా కార్మికుల పోరాట ఫలితమే జిల్లా అధ్యక్షులు సంతోష్ అన్నారు. కార్యక్రమంలో సలీం, అక్తర్ ఖాన్, ఫిరోజ్‌అలీ, రమేష్, రాజు, సంతోష్ సభ్యులు పాల్గొన్నారు.

## పనులు పరిశీలన

**ప్రజాపక్షం/ ఆర్మూర్:** హరిపూర్ గ్రామంలో లచ్చన్నకుట్టలో జరుగుతున్న ఉపాధిహామీ పనులు ఎపిఓ సురేష్‌బాబు శుక్రవారం పరిశీలించారు. ఉపాధిహామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలీ పనులకు తప్పనిసరి హాజరయ్యేలా చూడాలని మేట్ బిజుగు నితిన్‌రాజ్‌కు సూచించారు. కూలీల ముఖ గుర్తింపు హాజరు విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అన్ని సౌకర్యాలు కూలీలకు కల్పించాలని సూచించారు.

## లిఫ్ట్‌లో ఇద్దరు చిన్నారుల

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** పట్టణంలోని జీవన్‌హాల్‌రెడ్డి మాల్‌లో శుక్రవారం ఇద్దరు చిన్నారులు లిఫ్ట్‌లో చిక్కుకున్నారు. పేరెంట్స్‌తో వచ్చిన పిల్లలు పేరెంట్స్ షాపింగ్ కు వెళ్లగానే సరదాగా లిఫ్ట్ ఎక్కి పైకి వెళ్తుండగా మధ్యలోనే ఆగిపోవటంతో సుమారు గంట వరకు లిఫ్ట్‌లోనే పిల్లలు ఉండిపోయి ఇబ్బంది పడ్డారు. లిఫ్ట్ ఓపెన్ అయ్యాక తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

## జర్నలిస్టుకు అయ్యప్ప ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/ ఆర్మూర్:** హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి కి చేరుకున్న ఎన్టీవీ జర్నలిస్టు గణేష్‌కు అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించి ఫౌండేషన్ తరఫున రూ.10 వేల ఆర్థిక సాయమందించి మాట్లాడారు. అయ్యప్ప దయతో త్వరగా కోలుకుని జర్నలిస్టుగా ప్రయాణం కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గణేష్, ఒడ్డెన్న, లింగం, సన్నీ, సంజీవ్, శ్రీనివాస్, నరేందర్, పురుషోత్తం, చరణ్‌గౌడ్, రాజేందర్ పాల్గొన్నారు.

## కొండగట్టులో గుర్తు తెలియని మృత దేహం లభ్యం

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు గుట్ట పైన గుర్తు తెలియని మృత దేహం శుక్రవారం లభ్యమైనట్లు ఎస్సై తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొండగట్టులో గత కొన్ని సంవత్సరాలుగా బిక్షాటన చేసుకునే వ్యక్తి మృత దేహం పార్కింగ్ స్థలం పక్కనే గల నూతనంగా నిర్మించిన రేకుల షెడ్డులో లభ్యమైనట్లు ముత్యంపేట జిపివో స్వామీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. వడ దెబ్బ తగిలి చనిపోయినట్లు ఎస్సై తెలిపారు.

## వేసవి దృష్ట్యా కూలీలు జాగ్రత్తలు పాటించాలి

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** వేసవి దృష్ట్యా ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉపాధి కూలీలు జాగ్రత్తలు పాటించాలని కొత్తధామరాజు పల్లి గ్రామ ఉప సర్పంచ్ బద్దం హరీష్ రెడ్డి,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఏలేటి మహేష్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.గ్రామాల అభివృద్ధిలో ఉపాధి హామీ పథకం ఎంతో కీలకమైందని వారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్దం సరితా కమలాకర్ రెడ్డి,వార్డు సభ్యులు రాజేందర్‌సంతోష్,గంగారాం ,ప్రవళిక,రాజేందర్,లక్ష్మీ ,బ్రహ్మయ్య ,శారద,భూమేష్ ,మహిపాల్, రవి ,మధు, మారుతి,చందు రెడ్డి,తదితరులు ఉన్నారు.

## బాగా చదివి భవిష్యత్తులో మరింతగా రాణించాలి

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించిన సాతారం విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని గ్రామ సర్పంచ్ చెక్కపల్లి కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. విద్యార్థులు చదువుల్లో మరింతగా రాణించి గ్రామానికి విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బేతి జగన్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి వినోద్, పాలకవర్గ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలపై చేపట్టే దీక్షను విజయవంతం చేయండి

**టీఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షుడు శంకర్**

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తెలంగాణ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 206 ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర కేంద్ర జే ఏ సీ ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీ,డీఏ, పెండింగ్ బిల్లులు, పాత పెన్షన్ మొదలగునవి సాధన కొరకై కార్యాచరణ ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం రోజున పెద్దపల్లి జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల నాయకులందరూ సమావేశమై తేదీ 05.05.2026 రోజున ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సామూహిక నిరాహార దీక్ష కు సంబంధించిన కార్యక్రమాలు,నిర్వహణ,కార్యాచరణ గురించి చర్చించి సమిష్టి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. భద్రత,పాత పెన్షన్ అమలు లాంటి 4 ప్రధాన అంశాలతో పాటు పెండింగ్ లో ఉన్న 64 డిమాండ్లకి పరిష్కారం లభిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ అన్ని సంఘాల ఉద్యోగులు ఖచ్చితంగా పాల్గొంటారని, ఇది మన కోసం మనం చేసుకునే పోరాటం అని, ఉద్యోగులకు రావాల్సిన అన్ని రకాల భత్యాలు సకాలంలో అందిస్తే ఉద్యోగులకు ఇలా సమ్మెల అవసరమే లేకుండా ఇంకా స్ఫూర్తితో పనిచేస్తారని అభిప్రాయం వెలిబుచ్చారు. రాజ ప్రసాద్, పరశురాములు, మెడికల్ ఫోరమ్ నుండి శ్రీనివాస్,లక్ష్మణ్, ప్రవీణ్,యునైటెడ్ ఫోరమ్ తరఫున ముస్తఫా లు పాల్గొన్నారు.

# ఘనంగా 'మేడే' వేడుకలు



**ప్రజాపక్షం / తిర్యానిః** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్ చట్టాలను సవరించి కార్మికులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. తిర్యాని మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో శుక్రవారం మే డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ, పారిశుద్ధ్య కార్మికులు కలిసి జెండాను ఆవిష్కరించారు. కార్మికుల హక్కులను కాపాడటంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని వారు కోరారు. కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కురుషాంగ శోభన్, సిపిఐ నాయకులు రంగు లచ్చ గౌడ్, సింగం మొగిలి, శంకర్, సుద్దాల తిరుపతి, భవన నిర్మాణ మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



**శ్రీరాంపూర్ః** మంచిర్యాల జిల్లా నస్పూర్–శ్రీరాంపూర్ ప్రాంతంలో శుక్రవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర జేఏసీ ప్రణాళిక చైర్మన్ గాజుల ముకేశ్ గౌడ్ ఆదేశాల మేరకు బిఎంఎస్ జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు చెల్ల విక్రమ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు కేక్ కట్ చేసి పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు. కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధు పులి రాజేందర్ గౌడ్ కుమ్మరి రాజ కుమార్ సమ్మయ్య బానోతు రాజు రాజలింగు మధు పలువురు నాయకులు కార్మికులు పాల్గొన్నారు.





**ఆసిఫాబాద్ః** కుమురం భీమ్ జిల్లా కేంద్రంలో కార్మిక దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు కార్మికులకు శుభాకాంక్షలు తెలిపి మేడే జెండాను ఎగురవేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కార్మికులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి అజ్మీర శ్యామ్ నాయక్, ఆర్టీఏ మెంబర్ లావుడ్య రమేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మంగక్క, కౌన్సిలర్ అబ్దుల్లా భాయ్, గాదెవేణి మల్లేష్, నాయకులు తారిఖ్, శంకర్, భీంరావ్, వసంత్ కుమార్, శివనాయక్, జావిద్ భాయ్, ఆర్టీసీ



డ్రైవర్లు, కండక్టర్లు, కార్మికులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లిః** కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికులకు అన్యాయం చేస్తోందని సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి విమర్శించారు. మే డే సందర్భంగా బెల్లంపల్లిలోని విజ్ఞాన భవనంలో శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం సింగరేణి ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాగం మల్లేష్, బొల్లం పూర్ణిమ, చిప్ప నరసయ్య, గౌతూరి కిష్టయ్య, అక్కేపల్లి బాపు, స్వర్ణలత, తిలక్ అంబేద్కర్, కొమురయ్య, డాక్టర్ శ్రీధర్, లక్ష్మీనారాయణ, రత్నం రాజం, మాణిక్యం పాల్గొన్నారు.



**రామకృష్ణాపూర్ః** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ విమర్శించారు. రామకృష్ణాపూర్ లో నిర్వహించిన మే డే వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మైన్స్ డిపార్ట్‌మెంట్లతో పాటు పట్టణంలోని ప్రధాన చౌరస్తాల్లో సంఘం జెండాలను ఆవిష్కరించారు. కార్మిక వ్యతిరేక కోడ్‌లు రద్దయ్యే వరకు పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్బర్ అలీ, లింగయ్య, మిట్టపల్లి సరిత, శ్రీనివాస్, పౌల్, సంపత్, వెంకటస్వామి, గోపి, సాంబయ్య, మణెమ్మ, రవి, రాజు, మల్లేష్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

**కమ్మర్‌పల్లి :** కార్మిక దినోత్సవం మేడేను కార్మికులు శుక్రవారం మండల కేంద్రంలోని భగత్‌సింగ్ విగ్రహం వద్ద సఫాయి యూనియన్ మండల అధ్యక్షులు రామాంజనేయులు జెండాను ఆవిష్కరించారు. ఐక్యతతో కార్మికులు తమ డిమాండ్లు నెరవేర్చుకోవచ్చన్నారు. తమ హక్కుల సాధనకు కార్మిక సంఘాలు చేపట్టిన పోరాటాలు, సాధించిన విజయాలపై సంఘాల నాయకులు మాట్లాడారు.





**ఎడపల్లిః** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు కుర్నాపల్లి, ఠాణాకలాన్, నెహ్రూనగర్ గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్మికులు, కార్మిక సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఎర్రజెండాలను ఆవిష్కరించి, కార్మిక ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జంగం గంగాధర్, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా మాస్‌లైన్ బోధన్ డివిజన్ కమిటీ సభ్యుడు గుమ్ముల గంగాధర్ లు మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్మిక హక్కుల పోరాట యోధురాలు నూర్జహాన్ చిత్రపటానికి శ్రామిక మిళా సభ్ కమిటీ జిల్లా కన్వీనర్ జే.పద్మ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి గ్రామ పంచాయతీ కార్మికుల సీనియర్ నాయకురాలు లక్ష్మీ, ప్రవీణ్, కుంట సంతోష్, సిహెచ్ గోపి, అంబం ఉప సర్పంచ్ కాకయ్య, గోనే సంజు నాగరాజు, పవన్, అఖిల భారత ఐక్య రైతు సంఘం బోధన్ మండల ప్రధాన కార్యదర్శి సుల్తాన్, సాయిలు, డివిజన్ నాయకులు శ్రీపతి మల్లేష్, కాశరవి, కొండెంగల హనుమంతు, సుదర్శన్, కొండ్ర లక్ష్మణ్, ఇందూర్ శంకర్, సాయిలు, తోట నారాయణ, వెంకటి, లక్ష్మయ్య, వాటర్ మెన్ సాయిలు, ఇతర కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**మెట్‌పల్లి :** ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలో పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండి షాకీర్ పతాకావిష్కరణ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచం నేడు అభివృద్ధి పథంలో దూసుకుపోతుండటానికి కార్మికుల కృషి,శ్రమే ప్రధాన కారణమని అన్నారు.కార్మికులు లేకుండా ఏ రంగం ముందుకు సాగదని, సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆటో సంఘం సెక్రటరీ నవాబ్, షేక్ మొహమ్మద్, ముజాహిద్, జమాల్, వెల్లుల్ల ఆటో యూనియన్ అధ్యక్షుడు జకీర్, సైఫ్ అలీ, పోచయ్య,సదుల్ల,మొహమ్మద్,పాల్గొన్నారు.

**మెట్‌పల్లి :** ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఎదుట హమాలి సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మార్కెట్ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి హాజరై కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. హమాలి సంఘం అధ్యక్షుడు కాశిపాక శంకర్ మేడే జెండాను ఆవిష్కరించారు.అనంతరం కార్మికులు ఐక్యతను చాటుతూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ కార్మికుల ఐక్యతే వారి బలం అని,కలిసికట్టుగా ఉంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు.హమాలీలు, జాడూ కార్మికులకు ఆరోగ్య బీమా, వైద్య సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రమాదవశాత్తు మరణించిన సందర్భంలో రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించే అంశాన్ని




ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హమాలి సంఘం అధ్యక్షుడు కాశిపాక శంకర్, జాడూ సంఘం అధ్యక్షురాలు ఆకుల ఐలవ్వ, ఏఐటీయూసీ అధ్యక్షుడు ఎండి ఉస్మాన్,ఎశమేని గణే ష్, బంగారు కాళ్ల కిషోర్,జక్కం బుచ్చన్న, జిట్టవేణి ఎల్లయ్య,గణపురం సంతోష్, జిల్లా రాజయ్య, సమ్మయ్య, పెద్దగుండ నరసయ్య, లక్ష్మణ్, కడప గౌరు, రేణువ్వ,తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్:** ప్రతి అభివృద్ధికి బలం కార్మీకులని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ కార్మీకుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజు కలెక్టరెట్ ఆడిటోరియం లో మే డే వేడుక ఘనంగా జరిగింది. కార్మిక, ఉపాధి , ఉత్పత్తి పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మేయర్ కొలగాని శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్ర, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనం చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కార్మీకుల చట్టాలు, హక్కులు, ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల పై సభలో ప్రసంగించారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, అదనపు కలెక్టర్ తానాజీ వాకడే తమ చేతుల మీదుగా పలువురు ఉత్తమ ఉద్యోగులకు, కార్మీకులకు శాలువాలతో సత్కరించి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారుల ఆట, పాట అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, శ్రమజీవుల కష్టానికి గౌరవం, గుర్తింపు అంతర్జాతీయ కార్మీక దినోత్సవం అని అన్నారు. కార్మీకలోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మీక, ఉపాధి ఉత్పత్తి పరిశ్రమల శాఖల అధికారులు, కార్మీకులుపాల్గొన్నారు.

